రాగం: శంకరాభరణం

తాళం: ఆది

కొలనిదోపరికి గొబ్బిళ్ళో యదు-
కుల స్వామికిని గొబ్బిళ్ళో

1. కొండ గొడుగుగా గోవుల గాచిన
కొండొక శిశువుకు గొబ్బిళ్ళో
దుండగంపు దైత్యులకెల్లను తల
గుండు గండనికి గొబ్బిళ్ళో

2. పాపవిధుల శిశుపాలుని తిట్ల
కోపగానికిని గొబ్బిళ్ళో
ఏపున గంసుని యిడుమల బెట్టిన
గోపబాలునికి గొబ్బిళ్ళో

౩. దండి వైరులను తఱిమిన దనుజుల
గుండె దిగులునకు గొబ్బిళ్ళో
వెండిపైడియగు వేంకటగిరిపై
కొండలయ్యకును గొబ్బిళ్ళో